TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...


నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 85 | మంగళవారం 12-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు

- సీఎం చంద్రబాబు

- నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- నేడు బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం
- సభకు గైర్హాజరైన జగన్
- ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభకు రావాలన్న చంద్రబాబు



**అమరావతి:** ఏపీలోని కూటమి ప్రభుత్వం నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు షురూ అయ్యాయి. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత, సభలో కొన్ని సాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ, శాసనమండలి ఎల్లుండికి వాయిదాపడ్డాయి. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు స్పందించారు. చీఫ్ విప్ లు, విప్ లను రేపు ఖరారు చేస్తామని చెప్పారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధ్యక్షుడు జగన్ గైర్హాజరు కావడంపైనా చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని స్పష్టం చేశారు. సభలో ప్రజా సమస్యలపై చర్చించడం సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలని, చర్చల్లో పాల్గొనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

**హైదరాబాద్ :** ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగం.. తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకుపోతున్నాం.. ఈ పది నెలల కాలంలో 50వేల ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చాం. ఎక్కడైతే అధికార బాధ్యతలు చేపట్టామో అక్కడే ఉద్యోగులకు నియామక పత్రాలు అందించాం. ఎల్బీ నగర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబం కండ్లల్లో ఆనందం చూశాం.. ఇప్పటికైనా మీరు మీ గ్రామంలో నిరుద్యోగులకు, విద్యార్థులకు చెప్పండి.. చదువుకుంటేనే మేలు జరుగుతుంది..



# పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

- బాధ్యతలు చేపట్టిన ఎల్బీ స్టేడియంలోనే నియమాక పత్రాలు
- నిరుద్యోగుల కండ్లల్లో ఆనందం చూశాం
- నిరుద్యోగులు, విద్యార్థులతో మాట్లాడండి
- చదువుకుంటేనే గుర్తింపు వస్తుందని చెప్పండి
- ప్రభుత్వంపై విశ్వాసం, భరోసా కల్పించండి
- కాలుష్యం నుంచి హైదరాబాద్ సిటీనికి కాపాడుకుందాం
- త్వరలోనే ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ తీసుకొస్తాం
- ఇప్పటి వరకూ బడి దొంగల్ని చూశాం
- అపోజిషన్ లీడర్ అసెంబ్లీకి రాకపోవటం విచిత్రం
- మీరు రాకుంటే తెలంగాణ జనం మర్చిపోతారు
- ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత
- ఉద్వేగంగా ప్రసంగించిన సీఎం రేవంత్‌రెడ్డి


మిగతా 2లో

ప్రభుత్వం భరోసా ఉంటుందని స్పష్టంగా చెప్పండి అని సీఎం రేవంత్ అన్నారు.(ఇప్పటి వరకూ బడి దొంగలను చూసాం.. కానీ, ఓ ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాని విచిత్ర పరిస్థితిని తెలంగాణలోనే చూస్తున్నాం.. మీరు లేకపోయినా ఏం బాధలేదు.. మీతో ప్రజలకేం పని లేదు.. తెలంగాణ సమాజం నిన్ను మరిచిపోయింది.. అని మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో అసిస్టెంట్ మెటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఎంపికైన ఉద్యోగులకు సోమవారం సీఎం రేవంత్ అపాయింట్ మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పది నెలల్లో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు, రైతులు రైతు రుణమాఫీతో రుణ విముక్తులయ్యారు. కానీ, మీ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు.. తప్ప తెలంగాణ ప్రజలు కోల్పోయిందేం లేదని విమర్శలు గుప్పించారు.%పది నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని ఒకాయన మాట్లాడుతుండు అని సీఎం రేవంత్ అన్నారు. పది నెలల్లో రైతులు, నిరుద్యోగులను ఆదుకున్నాం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం.. కేసీఆర్ వాస్తు కోసం సచివాలయం, ప్రగతి భవన్ కట్టుకుండు కానీ.. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించలేదని ఎద్దేవ చేశారు. మా ప్రభుత్వం రాగానే 100 నియోజవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.. 21వేల మంది టీచర్లు పదోన్నతులు పొందగలిగారు.. 35వేల మంది టీచర్ల బదిలీలు చేసిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. విద్యతోనే తెలంగాణ సమాజాన్ని నిర్మిస్తుందని నిరూపిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 గ్రూప్ ఉద్యోగాలకు విజయవంతంగా

## ఆ కేసులో ఎవరిని జైల్లో పెడతామో చెప్పలేదు... కేటీఆర్ మాత్రం మోకరిల్లేందుకు ఢిల్లీకి వెళుతున్నారు

- పొన్నం ప్రభాకర్

- తనపై వస్తున్న కేసుల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ టూర్ అని విమర్శ
- కేంద్రం సాయం కోసం వెళదామంటే ఎవరూ రావడం లేదని ఆరోపణ
- కార్ రేస్ కేసులో విచారణకు గవర్నర్ అనుమతి కోరినట్లు వెల్లడి
- ఆత్మరక్షణ కోసం కేటీఆర్ ఢిల్లీకి వెళుతున్నాడన్న మంత్రి



2లో

## తెలంగాణ వారికే ప్రాధాన్యత: 'చిత్రపురి' ఫ్లాట్లపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన



2లో

## మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది: కేటీఆర్




- కాంగ్రెస్ మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని విమర్శ
- కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడి

**హైదరాబాద్ :** మూసీ పరీవాహక ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లిం సహృద్భావనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందని తెలిపారు. ఒకరినొకరు గౌరవించుకునే, సంస్కరించుకునే మంచి వాతావరణం ఉండేదన్నారు. గురుకులాలు ఏర్పాటు చేసి మైనార్టీ పిల్లల దశను మార్చామన్నారు. మైనార్టీ విద్యార్థులను ప్రపంచంతో

మిగతా 2లో

- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిద్ధరామయ్య సర్కారుపై మోదీ తీవ్ర ఆరోపణలు
- ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందన్న ప్రధాని
- ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝూరండ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వాడుకుంటోందన్న మోదీ
- ఆరోపణలు నిరూపించకుంటే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని కర్ణాటక సీఎం డిమాండ్

## మోదీ ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. సిద్దరామయ్య సవాల్





**కర్ణాటక :** కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగినట్టు ఆరోపించిన ప్రధాని నరేంద్రమోదీ.. ఆ ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ముఖ్యమంత్రి సిద్దరామయ్య సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. రెండ్రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోదీ

మిగతా 2లో

## సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం



**న్యూ ఢిల్లీ ( మన వెలుగు ) నవంబర్ 11 :** దేశ 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని అశోక్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో సంజీవ్ ఖన్నా కీలక తీర్పులిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా తదితరులు హాజరయ్యారు.

సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో కొత్త సీజేఐ బాధ్యతలు స్వీకరించారు.వచ్చే ఏడాది మే 13 వరకు ఈయన పదవిలో కొనసాగనున్నారు. 2019 జనవరి నుంచి సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు.

# లత హత్య అత్యంత దారుణం

- వరకట్న వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుదాం
- మహిళలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం
- ప్రభుత్వాలు స్పందించి చిత్త శుద్ధితో ప్రజలకు అవగాహన కల్పించాలి
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి





**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 11 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం బిడ్డ చందలత (పోగుల లత) నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట గ్రామంలో ఈనెల 8 శుక్రవారం జరిగిన వరకట్న వేధింపుల హత్య కు గురి కావడం అత్యంత దారుణమని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి, ఉమ్మడి కరీం నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజ గోపాల్ లు అన్నారు. వరకట్న చావులు, వేధింపులు ఇకనైనా ఆగిపోవాలని, లత మరణమే చివరి మరణం కావాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు రోజులుగా పోగుల లత అలియాస్ చంద లత హత్య పట్ల వారు రేచపల్లితో పాటు హత్య జరిగిన రేవోజీపేట గ్రామాలలో పర్యటించి లత హత్యకు గల బలమైన కారణాలపై ఆరా తీశామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రేవోజీపేట మహిళలు సైతం కన్నీరు మున్నీరు గా విలపిస్తూ లత హత్య పై పూర్తి వివరాలు తెలిపినట్లు వారు వెల్లడించారు. దస్తూరాబాద్ ఎస్సై శంకర్, సి.ఐ. సైదారావు, నిర్మల్ డిఎస్పీ అల్లూరి గంగారెడ్డి లను కూడా కలిసి

మిగతా 2లో

# పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

పరీక్షలు నిర్వహించాం. త్వరలో నియామకపత్రాలు అందించి.. తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములను చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. కోటి 5 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో లబ్ది పొందారు. నష్టాల్లో కూరుకున్న ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది, 49. 90 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగించుకుంటున్నారు.
500లకే మా ఆడబిడ్డలు వంటగ్యాస్ సిలిండర్ అందుకోగలుగుతున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇవన్నీ చేసాం అని సీఎం వివరించారు. ఇప్పటికైనా మీలో మార్పు రావాలి.. ప్రభుత్వం చేసే మంచి పనులకు మద్దతు ఇవ్వండి.. లోపాలు ఉంటే సలహాలు ఇవ్వండి. అని ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ సూచించారు. హైదరాబాద్: మెజారిటీ, మైనారిటీ ఇద్దరు ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిందు, ముస్లిం భాయి, భాయి అన్నదే కాంగ్రెస్ విధానమన్నారు. రవీంద్రభారతిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, దేశంలో రెండు వర్గాలు ఉన్నాయని, ఒకటి మోడీ వర్గం కాగా రెండోది గాంధీ వర్గం ఉందన్నారు. స్వాతంత్ర్యం రాగానే మౌలానా అబుల్ కలామ్‌ను దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విద్యాశాఖ మంత్రిని చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. విద్యా వ్యవస్థలో మౌలానా అబుల్ కలామ్ అనే విధానాలు తీసుకొచ్చారని ప్రశంసించారు. గతంలో చార్మినార్ వద్ద దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని, అదే చార్మినార్ వద్ద రాహుల్ గాంధీ కూడా సద్భావన యాత్ర చేశారని, నాలుగు ఎంఎల్‌సిలలో ఒకటి మైనారిటీలకు ఇచ్చామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు అనేక పదవులు ఇచ్చిందని రేవంత్ రెడి తెలియజేశారు. ఉపధ్యాయులకు, సామాజిక వేత్తలకు ముఖ్యమంత్రి అవార్డులు ఇవ్వనున్నారు. హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని.. ఒకటి మోదీ పరివార్ అయితే.. మరొకటి గాంధీ పరివార్ అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మోదీ పరివార్ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు పనిచేస్తోందని దుయ్యబట్టిన రేవంత్.. గాంధీ పరివార్ దేశ సమైక్యతకు కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనార్టీలు కృషి చేశారని కొనియాడారు. ముస్లింలను తాము కేవలం ఓటర్లుగానే చూడటం లేదని, సోదరులు, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని తెలిపారు. అందరూ అండగా ఉంటే.. విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని తెలిపారు. నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రజలకు మెరుగైన విద్యను అందించేందుకు ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని తెలిపారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఒక్క మైనార్టీ ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేకపోయినందునే ఒక్క మైనార్టీ నేతకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని సీఎం వివరించారు. కానీ.. షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా, అమీర్ అలీఖాన్ కు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడంతో పాటు కార్పొరేషన్లలోనూ అవకాశాలిచ్చామన్నారు. వైఎస్సార్ తర్వాత గడిచిన పదేళ్ల కాలంలో ఇప్పటి వరకూ సీఎంఓలో మైనారిటీ అధికారిని నియమించలేదని గుర్తుచేశారు సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ దేశంలో మైనార్టీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా అవకాశం కల్పించిందని తెలిపారు. మైనార్టీలో మోదీ పరివార్ తో ఉండాలో, గాంధీ పరివార్ తో నడవాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహావికాస్ అగాదీ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనార్టీలు కృషి చేయాలని, మోదీని ఓడించి, రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకూ ఎవరూ విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

# ఆ కేసులో ఎవరిని జైల్లో పెడతామో చెప్పలేదు... కేటీఆర్ మాత్రం మోకరిల్లేందుకు ఢిల్లీకి వెళుతున్నారు: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : కార్ రేసింగ్ కేసులో తాము ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని, కానీ కేటీఆర్ మాత్రం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు ఢిల్లీకి పరుగెత్తుతున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తనపై వస్తున్న ఆరోపణలు నుంచి, కేసుల నుంచి తప్పించుకోవడానికి ఆయన ఢిల్లీ టూర్ అన్నారు.
హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణకు కేంద్రం సహాయం కోసం ఢిల్లీకి కలిసి వెళదామంటే రావడం లేదని, కేసుల గురించి మాత్రం వెళుతున్నారని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లి అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని... కానీ కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతిని తాము కోరడంతోనే ఆయన ఢిల్లీకి వెళుతున్నారన్నారు. తాము ప్రత్యేకంగా ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని తెలిపారు. కానీ తన ఆత్మరక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు వెళుతున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని భావిస్తే ఫిర్యాదు చేసుకోవచ్చని... కానీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లుగా తెలుస్తోందన్నారు.
కేటీఆర్ విచారణకు సహకరించి... చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతామన్నారు.
ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తామన్నారు. రవాణా శాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.
త్వరలో తెలంగాణ రవాణా శాఖ లోగోను విడుదల చేస్తామని వెల్లడించారు. ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల కోసం ఇంటింటి కుటుంబ సర్వే చేయట్లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే సర్వే చేస్తున్నామని మంత్రి చెప్పారు. సోమవారం కార్తీక మాసం సందర్భంగా పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా ములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజన్నకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాధ్యతతో సర్వే చేస్తున్నామన్నారు.
ప్రభుత్వం బలవంతంగా ఆధార్, పాన్ వివరాలు సేకరించలేదని.. ఇష్టముంటేనే ఆ వివరాలు చెప్పొచ్చని అన్నారు. ఎన్యూమారేటర్ల విధులకు ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వేను వ్యక్తిగతంగా వాడుకున్నారని ఆయన ఆరోపించారు. గతంలో చేసిన సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని.. ఆ సర్వే వివరాలు ఎక్కడున్నాయో తెలియదని మంత్రి పొన్నం చెప్పారు.

# మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది: కేటీఆర్

పోటీపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో 2,751 మంది విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు ఇచ్చామన్నారు. నాంపల్లిలోని అనాథ శరణాలయానికి రూ.200 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమి ఇచ్చామని తెలిపారు.
మైనార్టీల కోసం ఆధునిక భవనాలు నిర్మించి ఇచ్చామన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లికి సాయం చేశామన్నారు. ఇమాం, మౌజంలకు నెలకు రూ.5 వేల వేతనం ఇచ్చామని గుర్తు చేశారు. పదవుల్లోనూ మైనార్టీలకు తాము ప్రాధాన్యతను ఇచ్చామని తెలిపారు.
మహమూద్ అలీనీ తొలి ఉపముఖ్యమంత్రిగా చేశామని చెప్పారు. వరంగల్‌కు... తొలిసారి ముస్లింకు డిప్యూటీ మేయర్ పదవిని ఇచ్చామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మొహబ్బత్ కీ దుకాన్ అంటూ మైనార్టీలపై విరుచుకుపడుతోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ మేరకు నేడు కేటీఆర్ ట్వీట్ చేశారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు.
కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.' 'నిన్న వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారునేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా ?కాంగ్రెస్ పాలనలో.. ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా ?రేవంత్ ఏడాది ఏలికలో.. తెలంగాణ రైతుకు గోస తప్ప.. భరోసా లేనే లేదు ?వానాకాలం పెట్టుబడి సాయానికి మోక్షం లేదుయాసంగి రైతుభరోసాకు దారే కనిపించడం లేదు2 లక్షల రుణమాఫీ పేరిట దగాచేశారు..ఇక రైతుబంధును కూడా ఎత్తేస్తారా ??ఇలాగైతే తెలంగాణలో సాగు సాగేదెలా..?ఏడాదిలోనే బక్కచిక్కిన రైతు బతికేదెలా.. సిగ్గు లేని కాంగ్రెస్ పార్టీ..చేతకాని హామీలు ఇవ్వడమెందుకు ?అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకు అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారుమరోసారి ఎవరేంటో తేలిపోయింది.. బీఆర్ఎస్ నినాదం.. విధానం.. జై కిసాన్కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ.. నై కిసానే" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రాష్ట్రాన్ని కాపాడే బడ్జెట్ ఇది..

అమరావతి: అభివృద్ధి, సంక్షేమం రెండూ.. రెండు కళ్లు అనే నినాదంతో ఏపీలో కూటమి ప్రభుత్వం తన వార్షిక తొలిపద్దును అసెంబ్లీకి సమర్పించింది. ఎన్నికల్లో ఊరించిన సూపర్ సిక్స్ పథకాలకు కూటమి సర్కారు తన తొలి బడ్జెట్టులో పెద్దపీట వేసింది. అభివృద్ధికి సముచిత స్థానం కల్పించింది. సోమవారం ఉదయం మంత్రి వర్గం బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. శాసన సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. శాసనమండలిలో బడ్జెట్‌ను గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 వరకు కొనసాగనున్నాయి. ప్రాధాన్యాంశాలివే..ఏపీ ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. కాగా, వ్యవసాయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లనిర్మాణం సహా అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలకు ఈ బడ్జెట్ కేటాయింపుల్లో ఎక్కడా తగ్గలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లుతో పద్దులు సరిపెట్టిన ప్రభుత్వం రెండు బడ్జెట్లకు కలిపి 2.39 లక్షల కోట్లకు ఆమోదం తీసుకుంది. 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్ 2.94 లక్షల కోట్లతో పద్దును స్థిరీకరించారు.
ఉదయం కేబినెట్ సమావేశంలో బడ్జెట్ ఆమోదం అనంతరం, ఇ-ఆఫీస్ ద్వారా గవర్నర్‌కు పంపించారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో ఆన్‌లైన్‌లో ఆమోదం తీసుకున్నారు. రెండు సార్లూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్లే.. ఈ ఏడాది మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నాలుగు నెలలకు గాను ఓటాన్ అకౌంట్‌ను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మరో నాలుగు నెలలకు గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సోమవారం అసెంబ్లీలో వచ్చే 4 నెలలకు పూర్తిస్థాయిలో 2024-25 ఏడాదికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఏప్రిల్ నుంచి జులై వరకు మొదటి 4 నెలలకు రాష్ట్రంలో జీతాల చెల్లింపులు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి 1,09,052.34 కోట్లకు ఆమోదం తీసుకున్నారు.
ఆర్థిక సంవత్సరం మొత్తానికి 2,86,389.27 కోట్లకు ప్రతిపాదించి 4 నెలల ఖర్చుకు ఆమోదం పొందారు. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి..ఎన్నికలు జరిగి జూన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జులైలో పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాల్సి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులపై అవగాహన, పూర్తి సమాచారం కోసం వాయిదా వేయాల్సి వచ్చింది. మరో 4 నెలల కాలానికి తాత్కాలికంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు గవర్నర్ ద్వారా ఆర్డినెన్సు జారీ చేయించారు.
ఆగస్టు నుంచి నవంబర్ వరకు ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు ఇతర నిర్వహణ ఖర్చులకూ కలిపి 1,29,972.97 కోట్లకు అనుమతులు తీసుకున్నారు. ఇప్పటి వరకు 8 నెలల కాలానికి 2,39,025.31 కోట్లకు అనుమతి తీసుకున్నారు.
కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది.
ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, కొత్త రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ప్రాధాన్యం ఇచ్చింది.
రాష్ట్ర బడ్జెట్ స్వరూపం.. 2.94. లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్
వ్యవసాయ బడ్జెట్ 43,402.33 కోట్లు
రెవెన్యూ వ్యయం అంచనా : 2.34 లక్షల కోట్లు
మూలధన వ్యయం అంచనా : 32,712 కోట్లు
రెవెన్యూ లోటు : 34,743 కోట్లు
ద్రవ్యలోటు : 68,743 కోట్లు
జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు అంచనా : 4.19 శాతం
జీఎస్‌డీపీలో ద్రవ్య లోటు అంచనా : 2.12 శాతం
పూర్తి కేటాయింపులివే.. 2.94 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్లో మానవ వనరులు : 16,705 కోట్లు
బీసీ సంక్షేమం : 39,007 కోట్లు
ఎస్సీ సంక్షేమం : 18,497 కోట్లు
ఎస్టీ సంక్షేమం :7,557 కోట్లు
మైనార్టీ సంక్షేమం: 4,376 కోట్లు

# లత హత్య అత్యంత దారుణం

లత హత్య పట్ల సరైన విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరినట్లు వారు వివరించారు. లత హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు చేసిన కుట్రలను కూడా వారు తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు, రేచపల్లి గ్రామస్తుల నిర్ణయం మేరకు శవాన్ని రీ - పోస్ట్ మార్టం కూడా చేయించాల్సి వస్తుందని వారు పోలీస్ అధికారులకు తేల్చి చెప్పారు. పథకం ప్రకారమే లతను గొంతు పిసికి, చిత్ర హింసలతో హత్య చేసి బాత్ రూంలో ఆత్మ హత్య చేసుకుందని చిత్రీకరించారని వారు ఆరోపించారు. ధన బలంతో డబ్బును ఎదజల్లి హంతకులు బయటికి వస్తారని వారితో ఏకంగా రేగోజీ పేట గ్రామస్తులే వాపోయారని తెలిపారు. లత అత్తగారి ఇంటివాళ్ళతో పాటు ఆ గ్రామస్తులు, చివరికి పోలీసులు సైతం మృతురాలి తల్లి - తండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారు ఎవరు కూడా రాకముందే శవానికి పంచనామా నిర్వహిం చడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పక్కా పకడ్బందీ ప్రణాళికతో పాటు బలమైన ధన - రాజకీయ - పైరవీల శక్తుల ద్వారానే ఈ హత్య గావించినట్లు రేవోజి పేటలో నిర్వహించిన నిజ - నిర్ధారణలో వెల్లడైందని తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి సరైన పద్ధతిలో పారదర్శకంగా విచారణ చేపట్టని ఎడల ఉన్నతాధికారులతో పాటు అవసరం అయితే న్యాయస్థానం ద్వారా కేసు పునర్విచారణ తో పాటు శవానికి రీ - పోస్ట్ మార్టం కూడా చేయించడానికి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ప్రజా సంఘాల వారు, గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడ రాజన్న, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ఖానాపూర్ డిటీఫ్ నాయకులు గొలుసుల నర్సయ్య, భారతీయ నాస్తిక సమాజం నాయకులు బొమ్మేన రాజ్ కుమార్, సామాజిక ఉద్యమ కళాకారులు బొమ్మేన రాకేష్ లతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు లత హత్యపై సరైన విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని, ఇలాంటి వరకట్నపు హత్యలు, చిత్ర హింస లు, వేధింపులు మరెక్కడా జరుగకుండా ఈ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకొని, ప్రజల్లో తగు అవ గాహన కల్పించాలని డిమాండ్ చేసినట్లు వారు పేర్కొ న్నారు.



## తెలంగాణ వారికే ప్రాధాన్యత: 'చిత్రపురి' ఫ్లాట్లపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన

- చిత్రరిశ్రమ కేవలం ఐదారుగురు పెద్దలదే కాదన్న మంత్రి
- తెలంగాణ వాళ్లు మాభూమి నుంచి బలగం వరకు గొప్ప సినిమాలు తీశారన్న మంత్రి
- రాష్ట్రంలో సినిమా మరింత అభివృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అన్న మంత్రి

హైదరాబాద్ : 'చిత్రపురి' నూతన ఫ్లాట్లపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఇక్కడ కట్టే ఫ్లాట్లలో తెలంగాణ వారికే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమ అంటే కేవలం ఐదారుగురు పెద్దలది మాత్రమే కాదని గుర్తించాలన్నారు. తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ వాళ్లు చాలా గొప్ప సినిమాలు తీశారని పేర్కొన్నారు. ద'మాభూమి' నుంచి 'బలగం' వరకు తెలంగాణ వారు తీసినవే అన్నారు.
రాష్ట్రంలో సినిమా మరింత అభివృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. థియేటర్స్ ఇప్పించమని తన వద్దకు వచ్చే ప్రతి చిన్న సినిమా వారికి తనవంతు సహాయం చేస్తానన్నారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు 800 గజాల స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం తరఫున ప్రయత్నం చేస్తానన్నారు. కాగా, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఆరోసారి చైర్మన్‌గా ఎన్నికైన రామకృష్ణ గౌడ్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా ఎంతోమందికి సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు.

## మోదీ ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. సిద్దరామయ్య సవాల్

మాట్లాడుతూ కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝూరండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసింది. మరీ ముఖ్యంగా మంత్రి తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300-700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది. మోదీ ఆరోపణలను ఖండించిన సీఎం సిద్దరామయ్య నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. దేశానికి ప్రధాని అయి ఉండీ మోదీ ఇన్ని అబద్ధాలు ఆడతారని అనుకోలేదని, ఆయన ఆరోపణలు తనను ఆశ్చర్యానికి గురిచేశాయని పేర్కొన్నారు. మోదీ తన ఆరోపణలను నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి వైదొలగుతానని, లేదంటే ఆయన రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సవాలు విసిరారు. ప్రధాని చేసే ఆరోపణలు వాస్తవానికి కాస్తయినా దగ్గరగా ఉండాలని, కానీ మోదీ ఆరోపణలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంతగా అబద్ధాలు చెప్పే వ్యక్తిని ఇప్పటి వరకు చూడలేదని సిద్దరామయ్య ఎద్దేవా చేశారు.

## పచ్చని పొలాల్లో ఫార్మా చిచ్చు- హరీశ్ రావు

హైదరాబాద్ : గరీబీ హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. వికారాబాద్ జిల్లా ఫార్మా విలేజ్ ఘటన పట్ల ఆయన ఘాటుగా స్పందించారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని మండిపడ్డారు. ఈరోజు ఆ రాయి ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.
రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం నాడు కేసీఆర్ హైదరాబాద్ దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చినా దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో రేవంత్ ఫార్మా చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు.

**రియల్ ఎస్టేట్ దందా కోసమే..**

ఫార్మా సిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందని ఆరోపించారు. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి ? ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.
కాగా, సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై గ్రామస్తులు రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు కలెక్టర్, తహశీల్దార్ లగచర్ల గ్రామానికి వెళ్లారు. అయితే ఊరికి 2కి.మీ. దూరంలో గ్రామసభ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్, తహసీల్దార్ వాహనాలపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. కలెక్టర్‌పై ఓ మహిళ చేయి చేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.

## పెళ్లి చేసుకుంటానని మహిళను మోసం చేసిన యువకుడిపై కేసు



బంజారాహిల్స్ : 'నీ భర్త చనిపోయాడు కదా.. కొత్త జీవితం ఇచ్చి పెళ్లి చేసుకోవడంతో పాటు నీ పిల్లల్ని కూడా బాగా చూసుకుంటానని..' మాయమాటలు చెప్పాడు. రెండేళ్ల పాటు ఆమెను శారీరకంగా వాడుకున్న తర్వాత ముఖం చాటేశాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటగిరి ప్రాంతంలో నివాసం ఉంటున్న మహిళ(36) భర్త మూడేళ్ల క్రితం చనిపోయాడు. పెద్ద కొడుకు ఆమె తల్లిదండ్రులవద్ద ఉండగా చిన్నకొడుకు ఆమెతో పాటే ఉంటున్నాడు.
కాగా, రెండేండ్ల క్రితం అదే ప్రాంతంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఇమ్రాన్(28) అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుని నీకు కొత్త జీవితం ఇస్తానంటూ నమ్మబలికాడు. నీ పిల్లలను బాగా చూసుకుంటా అంటూ మాయమాటలు చెప్పడంతో ఆమె ఇమ్రాన్‌కు దగ్గరయింది. మహిళను శారీరకంగా వాడుకున్న ఇమ్రాన్ ఇటీవల ముఖం చాటేయడం ప్రారంభించాడు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటావంటూ రెండ్రోజుల క్రితం ఆమె గట్టిగా నిలదీయడంతో నిరాకరించడంతోపాటు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడు ఇమ్రాన్ మీద బీఎన్ఎస్ 69, 74 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జర్నలిస్టులపై దాడి కేసులో ఆసుపత్రి యాజమాన్యం పై కేసు నమోదు చెయ్యాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 11** :మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం మీడియా జర్నలిస్టుల పై మల్లారెడ్డి ఆసుపత్రి సిబ్బంది మరియు బౌన్సర్లు దాడి చెయ్యడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా కండిస్తుందని అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని కావున అరెస్టు చేసి జైలుకు పంపాలని నేడు మీడియా మిత్రులతో పాటు పెటబషీర్బాగ్ డీసీపీని కలిసి సిపిఐ అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. ఆసుపత్రిలు, కళాశాలలు,పాఠశాలు రక్షణ పేరిట రోగులు, తల్లితం డ్రులు భయపడేలా వాటి ఆవరణలో బౌన్సర్లను పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,ఏదైనా జరిగితే స్థానిక పోలీసు వారికి చెప్పాల్సింది పోయి వారే చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని కాబట్టి ఇలాంటి వారిని,వారి యాజమాన్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని,రెండు ముడు రోజులు పోలీస్ స్టేషన్ లో ఉండటం వల్ల ఎలాంటి భయం ఉండట్లేదని కావున వెంటనే అరెస్టు చెయ్యాలని అన్నారు.అలాగే స్వయంగా డాక్టర్లే వారి నిర్లక్ష్యం వల్ల మహిళా మరణించిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఆ యాజమాన్యం,ఆసుపత్రి పై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం దారుణమని వెంటనే ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాల్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## రైతు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 11** :ఖానాపూర్ పట్టణం లోని తిమ్మాపూర్ ఖానాపూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం ఎదురుగా రైతు చౌరస్తాలో రైతు విగ్రహ ఆవిష్కరణ మున్నూరుకాపు ముద్దు బిడ్డలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విట్టల్ , మాజీ మంత్రివర్యులు జోగు రామన్న గార్లతో పాటు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గార్ల చేతుల మీదుగా జరిగిన రైతు విగ్రహ ఆవిష్కరణలో ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ ,మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.అధ్యక్షులు రోళ్ళ రమేశ్ మాట్లాడుతు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.దాదాపు మున్నూరుకాపులు అందరు రైతులే మరియు జీవనాధారం వ్యవసాయం. మన దేశంతో పాటు మొత్తం ప్రపంచానికి అన్నం పెట్టేది రైతులు. లక్షాధికారైన లవణమన్నమే కాని మెరుగు బంగారము కాదు. కావున రైతు లేకుంటే రాజ్యం లేదు. రైతులను ప్రభుత్వాలు చిన్నచూపు చూడకూడదు, రైతులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు.మున్నూరుకాపులు అందరు కలిసి కట్టుగా ఉంటూ మన ఆశయాలను సాధిద్దామని అన్నారు.అనంతరం ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం తరపున తిమ్మాపూర్ ఖానాపూర్ మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులకు జ్ఞాన సరస్వతి మాత చిత్ర పటాన్ని అందచేసినారు.ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి , లీగల్ అడ్వయిసర్ నరేష్ వకీల్ , కుబీర్ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సిద్ధంవార్ వివేకానంద్ ,తానూర్ మండల సంఘం అధ్యక్షులు గార్గోట్ పోశెట్టి వారితో పాటు కుల సోదరులు ఉన్నారు.

## ఏబీవీపీ నాయకులపై సెక్యూరిటీ దాడి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 11 :** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ సెకండియర్ విద్యార్థిని స్వాతి ఆత్మహత్య నేపథ్యంలో సోమవారం వర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విద్యార్థిని ఆత్మహత్య విషయం తెలియడంతో ఏబీవీపీ నాయకులు వర్సిటీ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో ట్రిపుల్ ఐటీ పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు సెక్యూరిటీ సిబ్బంది ఏబీవీపీ నాయకులపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా, ఒకరి తల పగిలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. తీవ్రగాయాలతో దాదాపు గంటపాటు కళాశాల ప్రధాన ద్వారం ముందే ఉన్నా ఒక్కరూ స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

## బాసర అర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 11** :బాసర ట్రిపుల్ఐటీలో పియుసి 2 చదువుతున్న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన స్వాతి ప్రియ అనే విద్యార్థిని సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకుంది. వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటీ అధికారులు పేర్కొంటున్నారు. విద్యార్థికి సోమవారం ఉదయమే పరీక్షలు ఉన్నాయి. పరీక్షలు రోజే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆత్మహత్యకు కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. విద్యార్థిని మృతితో ట్రిపుల్ ఐటీ లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈవిషయం ను విద్యార్థిని కుటుంబసభ్యులకు ట్రిపుల్ ఐటీ అధికారులు సమాచారాన్ని చేరవేశారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు వచ్చేంత వరకు పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశాలు లేవు.ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్ హైదరాబాద్ లో ఉండడంతో ఈవిషయం తెలుసుకొని హుటాహుటిన ట్రిపుల్ ఐటీకి వస్తున్నట్టు సమాచారం.

# కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్

### అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి- సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 11:** గాంధీ భవన్ లో ఫార్ములా ఈ కారు రేస్ లకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పు జరగలేదని, తప్పు జరిగితే జైలుకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్.ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో తనను జైల్లో పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని కేటీఆర్ అన్నారు. అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారని, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. కార్ల రేసింగ్ పై అనేక విమర్శలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినట్లు చేసినా బిఆర్ఎస్ కు సిగ్గు రాలేదని, బిఆర్ఎస్ పాలనలో సామాన్యులు మంత్రులను కలిసే పరిస్థితి ఉండేది కాదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులతో సహా స్వయంగా ముఖ్యమంత్రితో కూడా ప్రజలకు కలిసే అవకాశం ఉందని అన్నారు. పదకొండు నెలలు అధికారంలో లేకపోతే కేటీఆర్, హరీష్ రావు లు తట్టుకోలేక నిస్సహాయ స్థితిలో మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్ కి ఇన్ని లక్షల కోట్ల సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలంగాణ ప్రజలకి తెలుసనీ పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికునీ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా దుర్గాప్రసాద్ అనే కార్మికుడు గోవా కట్టెలు కడుతుండగా అకస్మాత్తుగా పైనుంచి కిందకి పడిపోయాడు నడుముకి బలమైన గాయాలు కావడంతో అక్కడ ఉన్న కాంటాక్ట్ వెంకటేష్ నిర్లక్ష్యం వల్లే ఏలాంటి సేఫ్టీ లేకుండా భవన నిర్మాణ పనులు చేయించడం వల్ల ఇలాంటి కార్మికులకు గాయాలు ప్రాణాలు పోతున్న పట్టించుకోని భవన నిర్మాణ దారులు... భవన నిర్మాణ కార్మికుడు దుర్గ ప్రసాద్ కి తగ్గిన నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందడం జరిగింది... భవన నిర్మాణ పనులు చేస్తున్న దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కర్మకుడికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ కాంటాక్ట్ వెంకటేష్ తో మాట్లాడి, దుర్గ ప్రసాద్ భవన నిర్మాణ కార్మికునికి రావాల్సిన నష్టపరిహారం, హాస్పిటల్ ఖర్చులు ఇవ్వాలని, మొత్తం హాస్పిటల్ ఖర్చులు 30,000, మరియు నష్టపరిహారం 70,000, మొత్తం ఒక లక్ష రూపాయలు, వాళ్ల కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది.. దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో వచ్చి ఒక దేవుడులా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

### ముధోల్ లో బాలికల కళాశాల ప్రారంభం



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 11** :గత పాలకుల నిర్లక్ష్యముతో నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు మంజూరు అయిన మహాత్మా జ్యోతిబాబులే జూనియర్ కళాశాల హాస్టల్ కు సౌకర్యం లు లేవన్న సాకుతో నిర్మల్ జిల్లా కేంద్రంకు గతంలో తరలించారు. ఇటీవల మహాత్మా జ్యోతిబాబులే హాస్టల్ ను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తనిఖీ చేశారు. దీంతో ఇక్కడ ఉండాల్సింన జూనియర్ కళాశాల ను నిర్మల్ కు తరిలించారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహాత్మా జ్యోతిబాబులే బాలికల జూనియర్ కళాశాల కు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చెప్పట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే స్థానిక మహాత్మా జ్యోతిబాబులే పాఠశాల హాస్టల్ పక్కన ప్రైవేటు భవనం ను అద్దేకు ఇచ్చే విధంగా భవన యజమానిని ఒప్పించారు.పలు ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గర ఉండి పలు మార్లు పరిశీలించారు. దీంతో ఎట్టకేలకు ముధోల్ లో మహాత్మ జ్యోతి బాపులే జూనియర్ కళాశాల ను సోమవారం ప్రారంభించారు.ముధోల్ కు మళ్లీ జూనియర్ కళాశాల హాస్టల్ ఏర్పాటు కావటంతో స్థానికులు , నాయకులు హర్షం వ్యక్తం చేశారు.


# మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

### మేడ్చల్ జోన్ డీసీపీకి ఫిర్యాదు
### టీయూడబ్ల్యూజే నేతలు మల్లారెడ్డి వార్తలు బైకట్ చేద్దాం
### టీయూడబ్ల్యూజే (ఐ జె యు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 11** :జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి ని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను, బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ, విద్య, ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, నాయకులు రాజేందర్, కల్కి మూర్తి, శర్మ, శ్రీధర్, రాజు, ప్రవీణ్, సంతోష్, మాధవ రెడ్డి, గోపాల్ రెడ్డి,బాధిత జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

### పల్లికొండ ప్రవీణ్ పై అసత్య ప్రచారం
### అసలు జరిగిందేంటి
### నిజాలను బట్టబయలు చేసిన సొసైటీ సభ్యులు



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 11 :జగిత్యాల జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్ పై యాటకర్ల పురుషోత్తం భార్య మరియు అత్త అసత్య ఆరోపణలను చేస్తున్నారని, పల్లికొండ ప్రవీణ్ నేరేడు కుంట యొక్క సొసైటీ విషయంలో ఇరువురి మధ్య మాట్లాడడానికి వచ్చాడని,యాటకర్ల పురుషోత్తం కుటుం బ సభ్యులు రెండు కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఆడుతున్న డ్రామా అని మెట్ల చిట్టాపూర్ గ్రామస్థులు, సొసైటీ సభ్యులు తెలిపారు.అసలు మత్స్యకార సొసైటీ ద్వారా ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తున్నా మనీ గ్రామానికి చెందిన నేరేడు కుంట ఏ ఒక్కరిది కాదని, అన్ని కులాలకు చెందిన వారి భూమి కూడా ఇందులో భాగస్వామ్యంగా ఉందని సొసైటీ సభ్యులు అన్నారు. నేరేడు కుంట ముమ్మాటికి మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందుతుందని, అది ఎవరి సొంతం కాదని అన్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో గల భూముల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా మొరం తీయడం కానీ పోయడం కానీ చేయరాదని జగిత్యాల జిల్లా సొసైటీ అధ్యక్షుడుగా పల్లికొండ ప్రవీణ్ చెప్పడంతో అతనిపై కక్షగట్టి అసత్య ప్రచారం చేస్తున్నారని సొసైటీ సభ్యులు మీడియాకు తెలిపారు.

## కన్న కూతురు అంత్య క్రియలకు నోచుకోని పోగుల రాజేశం

### జగ్దల్ పూర్ జైల్ నిర్బంధంలో ఉన్న తండ్రి
### నేడు జరుగనున్న లత అంత్యక్రియలు






**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 11** :గత శుక్ర వారం వరకట్న దాహంతో హత్య గావించ బడ్డ పోగుల ( చంద) లత అంత్య క్రియలకు ఆమె తండ్రి పోగుల రాజేశం నోచుకోవడం లేదు. బిడ్డను కడసారి చూపు చూసుకోవాలని రాజేశంతో పాటు కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు. కోరుకోగా వారి ఆశలన్నీ అడియాశలు అవుతున్నాయి. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని జగ్దల్ పూర్ జైల్ లో నిర్బంధించబడిన పోగుల రాజేశం విడుదల కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. శుక్రవారం లత హత్యకు గురికాగా శవాన్ని తండ్రి కడసారి చూపు కోసం ఫ్రీజర్ లో భద్ర పరిచారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి, సీనియర్ జర్నలిస్ట్ అయిన తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి లు పోగుల రాజేశం భార్య పోగుల మల్లేశ్వరి తో కలిసి వెళ్ళి సోమవారం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని జగ్దల్ పూర్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. జగ్దల్ పూర్ లోని ఎన్. ఐ.ఎ. కోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. దీని కారణంగా మంగళ వారం ఉదయం రేచపల్లిలో లత అంత్య క్రియలు కన్న తండ్రి లేకుండానే జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.కాగా లత హత్య కేసు విషయం లో కూడా పలు అనుమానాలతో పాటు పోలీసుల దర్యాప్తు కూడా సరిగా లేనందున రీ – పోస్ట్ మార్టం కు అనుకూలంగా ఉండేందుకు శవాన్ని దహనం చేయకుండా ఖననం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఎడిటోరియల్

# యుద్ధం రాస్తున్న డైరీ




”%ౌ%నేను డైరీ ఎందుకు రాద్దామనుకుంటున్నాననే విషయానికి వస్తా. నాకు స్నేహితులు లేరు. నన్ను మరింత స్పష్టంగా చెప్పనియ్యి. పదమూడేళ్ల బాలిక ఈ ప్రపంచంలో పూర్తిగా ఒంటరితనం అనుభవిస్తోందంటే ఎవరూ నమ్మరు%ౌ%” అంటూ 1942 జూన్ 12న మొదలు పెట్టి, 1944 ఆగస్టు 1 వరకు%ౌ% 26 నెలల పాటు తనను అనాథను చేసిన యుద్ధం మిగిల్చిన ఒంటరితనాన్ని ఒక డైరీలో రాస్తుంది ఓ అనాథ. డచ్ భాషలో రాసిన ఈ డైరీ 1947లో 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' పేరుతో ప్రచురితమైంది. ఇలాంటి అనాథలు%ౌ% రాయడానికి అవకాశంలేని విషాదగాథలు%ౌ% కన్నీళ్లు మిగిల్చిన జీవితాలు%ౌ% దిక్కుతోచని బతుకులు అనేకం. యుద్ధం, కరువు, వలసలు, సామాజిక హింస, పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు వంటివి పిల్లలు అనాథలుగా మారడానికి కారణమౌతాయి. ప్రపంచవ్యాప్తంగా 18ఏళ్ల లోపు పిల్లలు 15.3 కోట్లమంది అనాథలుగా మారుతున్నారని యునిసెఫ్ వెల్లడించింది. 'ప్రపంచంలో ఎంతోమంది ఒక్క పూట తిండి కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మరెంతోమంది కన్నప్రేమను కోల్పోయి తల్లడిల్లుతున్నారు' అంటారు మదర్ థెరిసా. రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులను అనాథలుగా మిగిల్చాయి. ఇది చరిత్ర రాసిన డైరీ. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లకుపైగా అయింది. గాజాపై ఇజ్రాయెల్ నరమేధం మొదలై ఏడాది దాటిపోయింది. ఈ దేశాల నుంచి లక్షలాది మంది వలసపోయారు. లక్షలాది జీవితాలు అతలాకుతలం అయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినవారు కాకుండా%ౌ% దాదాపు 19వేలకు పైగా చిన్నారులు అనాథలయ్యారని ఐరాస పిల్లల సంస్థ (యునిసెఫ్) నివేదించింది. ప్రపంచమంతా యుద్ధం గురించి, ఆర్థిక సంక్షోభం గురించే మాట్లాడుతోంది కానీ, యుద్ధం మిగిల్చిన చిన్నారుల గురించి, వారికి యుద్ధం చేసిన గాయాల గురించి%ౌ% అనాథలుగా మారిన వైనం గురించి దృష్టి సారించాల్సిన సమయం ఇది. వారి భవిష్యత్ ఏమిటో అర్థంకాని దుస్థితిలో వారున్నారు. అలాగే, కరువు, వరదలు, విపత్తులు మిగిల్చిన అనాథలు మరికొందరు. అనాథలుగా మిగిలిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. సరైన సంరక్షణ, పేదరికం, అనారోగ్యం, చదువు లేకపోవడం, దోపిడీకి గురవడం%ౌ% వీరిని వేధించే ప్రధాన సమస్యలు. వీరెవరూ పుట్టుకతో అనాథలు కాదు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తి కోసం.. జాతి, భాష, ప్రాంతం వంటి వివక్షతలతో చెలరేగుతున్న యుద్ధాలు మిగిల్చిన అనాథలు వీరు. బంధువుల మధ్య పెరుగుతున్నవారు తోడూ లేకుండా అనాథలుగా గడుపుతున్నవారు మరికొందరు. ఏ కొద్దిమందో తప్ప%ౌ% ఎక్కువమంది జీవితాలు దారితప్పి ఆగమైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల మందికి పైగా చిన్నారుల జీవితాలు కడు దుర్భరంగా మారాయి. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని డబ్ల్యుహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆంద్రూ జాక్సన్ వంటి ప్రపంచ నాయకులు, లియో టాల్‌స్టారు వంటి రచయితలు, ఆరోన్ హెర్నాండెజ్ వంటి క్రీడాకారులు, మార్లిన్ మన్రో వంటి సెలబ్రిటీలు కూడా అనాథలుగానే తమ జీవితాలను ప్రారంభించి%ౌ% ఉన్నత శిఖరాలను అధిరోహించారు. సంకల్పం వుంటే.. సాధించలేనిది లేదు. అనాథ పిల్లలు కూడా సమాజంలో అంతర్భాగమే. వారిని సంఘవిద్రోహ శక్తులుగా మారకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా దారి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అనాథ పిల్లల చదువు, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. 'చిట్టితల్లుల బెదురు కళ్ళలో/ చెదిరిపోతున్న నిదుర కలలు/ ప్రపంచ శాంతి కాముకులకు/ కునుకు పట్టని రాత్రుల్ని/ బహూకరిస్తున్నాయి' అంటారొక కవి. అనాథలవుతున్న పిల్లల దుస్థితిని ఈ ప్రపంచానికి తెలియజెప్పడం కోసం, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులను ప్రోత్సహించడం కోసం%ౌ% ప్రత్యేకంగా ఒక రోజును ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండో సోమవారం 'ప్రపంచ అనాథల దినోత్సం' నిర్వహిస్తారు. 'కూలిన ప్రతి కష్టం దగ్గర/ నిశ్శబ్దంగా కూర్చుని చూస్తాను/ మొలకలాంటిదేదైనా/ కవితని ఎత్తుకుని పైకి లేస్తుందని' అంటారు కవయిత్రి మెర్సీ మార్గరెట్. చిన్నారుల జీవితాలకు భరోసానివ్వాలి.

# లౌకిక విధానమే దేశానికి శిరోధార్యం



భారతదేశంలో భిన్నమతాల ఉనికి, లౌకిక రాజ్యాంగ సూత్రాల గురించి మతతత్వ రాజకీయ పార్టీలు పదే పదే అనేక విధాల చర్చలు వివాదాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం గత నెలరోజుల్లోనూ మూడుసార్లు దీనిపై సానుకూల స్పష్టతనివ్వడం స్వాగతించదగింది. గతంలో రాజ్యాంగ పీఠిక, తర్వాత యుపి మదరసాల చట్టం, తాజాగా ఆలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ %ౌ% మూడు కేసుల్లోనూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇదే సంకేతాలు ఇచ్చారు. ఈ కేసుల తుది తీర్పులు రాలేదనుకున్నా రాజ్యాంగ నిర్దేశాలను మాత్రం వారు తేల్చిచెప్పారు. దక్షిణాదిన.. అందులోనూ తెలుగు రాష్ట్రాలలోనూ ఇటీవల కేవలం బిజెపి మాత్రమే గాక దానితో జట్టుకట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వంటివారు కూడా లౌకిక సూత్రాల అన్వయం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. వీటన్నిటి కారణంగా ఆరోగ్యకరంగా ఆలోచించేవారిలోనూ అనవసరమైన అనుమానాలు అవాంఛనీయమైన సందేహాలు లేవనెత్తే ప్రయత్నం జరుగుతున్నది. ఇలాటి ఆలోచనాధోరణి వున్నవారే వివిధ కారణాలతో పేర్లతో లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించేందుకు పరిపరివిధాల ప్రయత్నం చేయడం నిత్యకృత్యంగా మారింది. సరిగ్గా ఈ కారణంగానే ఉద్యోగ విరమణ చేసిన సిజెఐ చంద్రచూడ్, రాబోయే సిజెఐ సంజీవ్ ఖన్నాలతో సహా లౌకిక విలువల విషయంలో సానుకూల వ్యాఖ్యలు, తీర్పులివ్వడం ఆసక్తికరమవుతున్నది. సరళీకరణతో సహా వివిధ విషయాల్లో వివాదాస్పదంగా, విమర్శాపాత్రంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులు దేశ భవిష్యత్తు రీత్యా కీలకమైన లౌకిక సూత్రాల వరకైనా గట్టిగా సమర్థించుతూ మాట్లాడటం మంచిదే. అదే సమయంలో పాలక వర్గాలు మతాల మధ్య సంబంధాలను తమ రాజకీయస్వార్థంకోసం ఉపయోగించుకునే తీరును కూడా ఈ కేసులు విదితం చేస్తాయి.

రాజ్యాంగం 30వ అధికరణం మైనార్టీ మతాల భాషల వారికి స్వంత విద్యా వికాసాల కోసం సంస్థలు స్థాపించుకునే అవకాశం ఇస్తున్నది. అయితే అక్కడ మత సామరస్యం కోసం విద్యాభివృద్ధి కోసం పాఠ్యాంశాలు వుండాలని , మతపరమైన విద్యకు అవి పీఠాలు కారాదని పేర్కొంటున్నది. ఉదాహరణకు యుపి మదరసాలు ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌ను బోధించాలని వుంది. ముస్లిం మైనారిటీల విద్యావికాసం కోసం ఏర్పాటైన మదరసాల మీద మొదటి నుంచి సంఘ పరివార్ దాడి చేస్తూనే వుంది. మరో వంక ముస్లిం మతఛాందసాల బోధనకు కూడా ప్రయత్నించే శక్తులు వాటి కోణంలో అవి పనిచేస్తుంటాయి, 2004 యుపి మదరసాల చట్టం ఈ సంస్థలను నియంత్రించేందుకు కొన్ని నిబంధనలు జారీ చేసింది. వాటిని అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. ఈ చట్టం భారత రాజ్యాంగ మౌలిక స్వభావమైన లౌకికతత్వ వ్యతిరేకం గనక చెల్లదని పేర్కొంది. అయితే సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం ఉద్యోగ విరమణకు ముందురోజు దీనిపై తీర్పునిస్తూ ఒక చట్టం కేవలం రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమనే కారణంతో కొట్టివేయడం కుదరదని, అందులోని నిబంధనలు రాజ్యాంగంతో ఎలా విభేదిస్తున్నాయో చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఆ కారణంతో హైకోర్టు.. మదరసా బిల్లును కొట్టివేయడం కుదరదన్నారు. అయితే అదే సమయంలో వాటిలో విద్య నాణ్యత గురించి తగు నిర్ణయాలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుందని ఈ రెంటినీ వేరుగా చూడాలని స్పష్టం చేశారు. పాఠ్యాంశాలు బోధన తీరు వంటి విషయాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు.

ముందుగా అక్టోబరు 24న కాబోయే సిజెఐ సంజీవ్‌ఖన్నా నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పీఠిక నుంచి లౌకికతత్వాన్ని తొలగించాలనే కోర్కెను తప్పు పట్టింది. బిజెపి మాజీ ఎంపి సుబ్రహ్మణ్య స్వామి, అశ్విన్ ఉపాధ్యాయ తదితరులు వేసిన పిటిషన్‌ను విచారించే సందర్భంలో తీవ్ర వ్యాఖ్యలే చేసింది. లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగం మౌలిక స్వభావాల్లో ఒకటి. రాజ్యాంగం ఎప్పుడూ ఈ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నదని ఈ కోర్టు అనేక తీర్పులలో చెప్పింది. సమానత్వహక్కు, రాజ్యాంగం మూడవ భాగంలో పేర్కొన్న సౌహార్దత అనే పదం, హక్కులు చూస్తే లౌకికతత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమని స్పష్టంగా తెలుస్తుంది అని జస్టిస్ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరిషత్తు చర్చలలో ఈ పదం లేదనీ, 1976లో లౌకిక తత్వం, సోషలిజం అనే పదాలను 42వ సవరణ ద్వారా చేర్చారని పిటిషనర్లు వాదించారు. అయితే రాజ్యాంగ చర్చల సమయానికి మనకు ఫ్రెంచి రాజ్యాంగ నమూనా మాత్రమే వుందని, తర్వాత కాలంలో మన స్వంత నమూనా రూపొందించుకోగలిగామని జస్టిస్ ఖన్నా వివరించారు. ఇతర హక్కులు కూడా జోడించి మనం దాన్ని సమతుల్యం చేశామన్నారు. మీరు భారత దేశం లౌకిక దేశంగా వుండాలనుకోవడం లేదా?అని ప్రశ్నించారు. దేశం లౌకిక దేశంగానే వుండాలని అయితే ఈ పదాన్ని చేర్చడాన్ని మాత్రమే తాము సవాల్ చేస్తున్నామని పిటిషనర్లలో ఒకరైన బలరాం సింగ్ తరపున హాజరైన విష్ణుశంకర్‌జైన్ వాదించారు. అయితే సామ్యవాదం, లౌకికతత్వం అనే పదాలకు మనం ఇచ్చుకున్న అర్థం వేరని న్యాయమూర్తులు జవాబిచ్చారు. సమాన అవకాశాలు, దేశంలో సంపదను సమానంగా పంపిణీ చేయడం అన్న అర్థంలో కూడా తీసుకోవచ్చని జస్టిస్ ఖన్నా అన్నారు. ఆ రెండు పదాలు మన రాజ్యాంగ మౌలిక స్వభావంలో భాగమని కోర్టులు పదే పదే ప్రకటించాయని గుర్తు చేశారు. 1949 నవంబరు26న ఆమోదించిన పీఠిక ప్రకారం భారత ప్రజలు సోషలిస్టు లౌకిక రిపబ్లిక్‌గా అంగీకరించారని చెప్పడం తప్పవుతుందని స్వామి వాదించారు. వాటిని 1976లో కలిపారు గనకనే ప్రత్యేకంగా బ్రాకెట్లలో వుంచారని సమైక్యత, సమగ్రత అనే పదాలు కూడా సవరణతోనే చేర్చారని జస్టిస్ ఖన్నా చెప్పారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కాలేదు గానీ ముందే స్పష్టంగా చెప్పడం ద్వారా న్యాయమూర్తులు తమ ఆలోచనను వ్యక్తం చేశారనుకోవచ్చు. ఇక సిజెఐ చంద్రచూడ్ ఉద్యోగ విరమణ చివరి ఘట్టంలో ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఎఎంయు) తీర్పు వెలువడింది. ఈ విశ్వవిద్యాలయం మైనార్టీ సంస్థనా కాదా అన్నదే ఇక్కడ వివాదం. బ్రిటిష్ పాలకుల హయాంలో చట్టం ద్వారా ఏర్పడింది గనక ఎఎంయు మైనార్టీ సంస్థ కాదనేది పిటిషనర్ల వాదన. ఈ కేసు దీర్ఘకాలంగా వాయిదా పడుతున్నది, చాలా చరిత్ర కూడా వుంది. స్వాతంత్ర పోరాట కాలంలో 1877లో సయ్యద్ అహ్మద్ ఖాన్ మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ పేరిట దీనిని ఏర్పాటు చేశారు. 1920లో దాన్ని కేంద్ర చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. స్వాతంత్రానంతర కాలంలో ప్రతిష్టాత్మక విద్యాలయంగా ఆలీఘఢ్ విశ్వవిద్యాలయం విస్తరించింది. అయితే ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని మైనార్టీ సంస్థగా పరిగణించడం చెల్లదని 1967లో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఎస్ అజీజ్ వర్సెస్ కేంద్రం కేసులో తీర్పునిచ్చింది. ఎమర్జన్సీ ఓటమి తర్వాత తిరిగివచ్చిన ఇందిరాగాంధీ 1981లో దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా ప్రకటిస్తూ సవరణ చేసింది. అయితే అదే సమయంలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశం వుంటుందని ఆ చట్టం పేర్కొంది. ఈ సవరణను 2006లో అలహాబాదు హైకోర్టు కొట్టివేసింది, అప్పటి యుపిఎ ప్రభుత్వం ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది. 2009లో ఎయంయు యాభై శాతం పిజి సీట్లను ముస్లింలకు రిజర్వు చేస్తూ కేంద్రం నిర్ణయించడం చర్చకు దారితీసింది. దీర్ఘకాల చరిత్ర గల కేంద్ర విశ్వవిద్యాలయంలో ఈ విధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం సరికాదని లౌకికవాదులు భావించారు. 1967 తీర్పు ప్రకారమైతే ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీ, వెల్లూరు మెడికల్ కాలేజీ వంటి చాలా మైనార్టీ సంస్థల ఉనికికి ముప్పు కలుగుతుందంటూ కూడా పిటిషన్లు దాఖలైనాయి. అయితే 2016లో మోడీ ప్రభుత్వం మైనార్టీ హోదాపై వైఖరి మార్చుకుంది. దీనిపై విచారణను సుప్రీం కోర్టు 2019లో ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి అప్పగించింది. ఇప్పుడు 4-3 తేడాతో వెలువడిన తీర్పు 1967నాటి తీర్పును కొట్టివేసింది.

మైనార్టీ పెద్దలు ఏర్పాటు చేసిన సంస్థ కేవలం కేంద్ర చట్టం ప్రకారం ఏర్పడిందనే కారణంతో మైనార్టీ స్వభావం కోల్పోదని తేల్చింది. మైనార్టీల హక్కులకు సంబంధించిన 30వ అధికరణం లౌకిక విద్యకూ వర్తిస్తుందని తీర్పు రాసిన సిజెఐ చంద్రచూడ్ పేర్కొన్నారు. 30(10) అధికరణం వివక్షకు వ్యతిరేకంగానూ, ప్రత్యేక హక్కుల కోసమూ ద్విముఖ స్వభావం కలిగి వుంటుందన్నారు. అయితే తాము తమ సంస్కృతిని కాపాడుకోవడానికే దాన్ని ఏర్పాటు చేశామనేది మాత్రం ఆ వర్గానికి చెందిన వారే చెప్పవలసి వుంటుందని, ఇందుకోసం అప్పటి ఉత్తర ప్రత్యుత్తరాలు, పత్రాలు పరిశీలించాలని ధర్మాసనం అభిప్రాయపడింది. సంస్థ ఏర్పాటు తర్వాత నిర్వహణ ఎవరి చేతుల్లోకి వెళ్లింది, ఎఎంయుకు మైనార్టీ హోదా వుంటుందా లేదా అనేది సాధారణ ధర్మాసనం నిర్ణయించాలని నిర్దేశించారు. అంటే ఈ కేసులో తుది నిర్ణయం జరగాల్సి వుంటుందన్నమాట. (అదే సమయంలో ముగ్గురు న్యాయమూర్తులు ఇందుకు భిన్నంగా మైనార్టీ తీర్పులిచ్చారు) సుప్రీంకోర్టు తీర్పుపై అలీగఢ్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నైమా ఖతూన్, అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు హర్షం వెలిబుచ్చాయి. తమ మైనార్టీ హోదాను కాపాడుకోవడానికి అవసరమైన పత్రాలు తమ దగ్గర వున్నాయని అన్నారు. మరో వంక బిజెపి నాయకులు ఈ హోదా సమస్య విచారణకు వచ్చినపుడు కేంద్రం తన వైఖరిని ఖచ్చితంగా చెబుతుందని ప్రకటించారు. జెఎన్‌యు వంటి చోట్ల నిర్బంధానికి పాల్పడిన కేంద్రం ప్రతి సందర్భంలోనూ ఎయంయును వివాదాస్పదం చేస్తూ బిజెపి ఆరెస్సెస్‌లు మత వివాదాలు రెచ్చగొట్టడానికి సహకరించింది. మొత్తంగానే యుజిసి నిధులు కోతకోయడంతో పాటు ఈ విశ్వవిద్యాలయానికి మరింత ఇబ్బందులు కలిగించింది. ఇలాటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు మళ్లీ ఈ అంశాన్ని ఎప్పుడు ఏ విధంగా విచారిస్తుందనేది ఒకటైతే%ౌ% బిజెపి ఆరెస్సెస్‌ల పాత్ర ఎలా వుంటుందనేది చూడాల్సిందే. మౌలికంగా లౌకికతత్వ సూత్రాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నొక్కి చెప్పడం మంచిదైనా తుది వాక్యం చెప్పబడలేదని గుర్తుంచుకోవలసి వుంటుంది.

# మత రాజ్యాన్ని వ్యతిరేకించిన మౌలానా

%'మనల్ని ఈ దేశంలో ఉండనిచ్చారు. కనుక మనం ఈ దేశ రక్షణ కోసం పోరాడాలి.' ఇదొక షార్ట్ ఫిలింలోని డైలాగ్. మృత్యుశయ్య పైనున్న ఓ తండ్రి%ౌ%సైన్యంలో పనిచేసే తన కొడుక్కి ఇచ్చే సందేశమిది. హిందువులు భారత దేశంలో ఉండాలి. ముస్లింలు పాకిస్తాన్ వెళ్లాలన్న భావన లోంచి వచ్చిన డైలాగ్ అది. భారతదేశం కేవలం హిందువుల దేశం అన్న అవగాహన రాజ్యాంగ విరుద్ధమని ఆ షార్ట్ ఫిలిం తీసిన వారికి చెప్పినప్పుడు, అవునా ! మాకు తెలియదే అంటూ ఆశ్చర్యపోయారు. సంఘ్‌పరివార్ దుష్ప్రచారం వల్ల చాలామంది, ప్రత్యేకించి యువత ఈ తప్పుడు అవగాహనతో ఉన్నారు. పాకిస్తాన్ మాత్రమే మత ప్రాతిపదికన ఏర్పాటయిందనే విషయం వారికి తెలియదు. బ్రిటిష్ పాలకుల దుష్ట పన్నాగం వల్ల, వారి ప్రోద్బలంతో సాగిన మత విద్వేష ప్రచారం వల్ల జాతీయోద్యమ నాయకులు దేశ విభజనను ఆపలేకపోయారు. స్వాతంత్ర్యమా? దేశ విభజనా అన్న ప్రశ్న వలస పాలకుల నుండి వచ్చిపడింది. సావర్కర్ గొల్వాల్కర్, మహ్మదాలీ జిన్నాల రెండు జాతుల వాదనను కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించపోయినా ఆ వాదనే దేశ విభజనకు కారణమైంది. విభజన కోసం పట్టుపట్టిన జిన్నా ఒక రాజకీయ నాయకుడు, మతం పట్ల ఆసక్తి లేనివాడు. ఆహార్యంలో, ఆలోచనల్లో ఆంగ్లేయుడు. కాగా ఆనాటి కాంగ్రెస్ ముఖ్య నాయకుల్లో ఒకరైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ పండితుడు. పాకిస్తాన్ ఏర్పాటును ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మత ప్రాతిపదికపై దేశ సరిహద్దులు నిర్ణయించరాదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అలా చేయడం ఖురాన్‌కు వ్యతిరేకం అన్నారు. మౌలానా నవంబర్ 11, 1888లో మక్కాలో పుట్టారు. ఆయన తండ్రి ప్రముఖ ఇస్లామిక్ పండితుడు, బెంగాల్ నుండి 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా మక్కా వెళ్లి స్థిరపడ్డారు. మౌలానాకు బాల్యంలో ఆయనే చదువు చెప్పారు. ఆ తర్వాత వివిధ సబ్జెక్టుల్లోని పండితులు చదువు చెప్పారు. మౌలానా ఇండియాకు వచ్చి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. అరబ్బీతో పాటు ఇంగ్లీషు, పారసీ, ఉర్దూ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం గడించాడు. కలకత్తా నుండి ఉర్దూలో 'అల్ హిలాల్' వార పత్రిక నడిపారు. అది స్వాతంత్ర్య పోరాటానికి మద్దతునిస్తూ, హిందూ ముస్లిం ఐక్యతను ప్రబోధించేది. బ్రిటిష్ పాలకులు ఆయన పత్రికను మూయించారు. స్వాతంత్రం తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా ఉంటూ యుజిసి, ఐఐటి, ఐసిఎస్ఆర్ వంటి ఎన్నో గొప్ప సంస్థలను విశ్వవిద్యాలయాలను నెలకొల్పి దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారు. ఆధునిక విద్యావ్యాప్తికి కృషి చేశారు. పలుపుస్తకాలు రాశారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ప్రకటించింది. మౌలానా అంటే పండితుడు కాగా, ఆజాద్ (స్వాతంత్ర్యం) ఆయన కలం పేర్లు. యునైటెడ్ ప్రావియెన్స్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికైన



మౌలానా %ౌ%. రౌండ్ టేబుల్ సమావేశంలోనూ, బ్రిటిష్ పాలకులతో పలుదశల్లో జరిగిన చర్చల్లోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించారు. పాకిస్తాన్ ఏర్పడటానికి ముందు 1946 లో లాహోర్ నుండి వెలువడే ఉర్దూ పత్రిక 'చట్టాన్' కు ఇంటర్వ్యూ ఇస్తూ పాకిస్తాన్ ఏర్పడితే అది ఎంతటి దుస్థితిలోకి దిగజారుతుందో చెప్పారు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకొంటే ఆయన చెప్పిందే నిజమైంది. ”పాకిస్తాన్ ఏర్పడినా దాని తూర్పు భాగం (ప్రస్తుతం బంగ్లాదేశ్) దాని వెంట ఉండదు. అసమర్థ పాకిస్తాన్ పాలకులు దేశాన్ని సైనిక నియంతత్వం వైపు తీసుకెళ్తారు. పాకిస్తాన్ ఏర్పాటుతో ముస్లింలకు గాని, ఇస్లాంకు గానీ ఏ ప్రయోజనమూ ఉండదు. పాకిస్తాన్ డిమాండ్ రాజకీయపరమైందే తప్ప మతపరమైంది కాదు. మతం ఆధారంగా దేశాల సరిహద్దులు నిర్ణయించేట్లయితే ఇస్లాం ఇండియాలోకి ప్రవేశించేదే కాదు.” అని మౌలానా చెప్పారు. మతం నమ్మకంపై తప్ప వంశపారంపర్యంగా రాకూడదని ఆయన అభిప్రాయం ”యూదులు, పార్సీలు, హిందువుల తరహాలో భారతీయ ముస్లింలు కూడా ఇస్లాంను వారసత్వంతో సక్రమించేదిగా మార్చారు. పాకిస్తాన్ ఏర్పడితే అది మత స్వభావం గల ఘర్షణలను నిరంతరం ఎదుర్కొంటుంది. ఈరోజు చాలా మంది ఉలేమాలు జిన్నా వెంట ఉన్నారు. అన్ని యుగాల్లో, అన్ని కాలాల్లో ఉలేమాలు ఇస్లాంకు తలవంపులే తెచ్చిపెట్టారు.” అని విమర్శించేవారు. ”పాకిస్తాన్ ఏర్పాటు ముస్లింలకు మంచి చేసేదైతే%ౌ%.. నేను కూడా పాకిస్తాన్ ఏర్పాటును సమర్థించే వాణ్ణి. నేను పాకిస్తాన్ డిమాండ్ వెనుక ఉన్న ప్రమాదాన్ని స్పష్టంగా చూస్తున్నాను. ఆ దుష్ట సంకల్పం పాకిస్తాన్నే కాదు, భారతదేశానికీ నష్టం చేస్తుంది. దేశంలోని ముస్లింలంతా పాకిస్తాన్ వెళ్తే అక్కడ చోటే ఉండదు. పశ్చిమ పాకిస్తాన్‌లో హిందువులు ఉండలేరు. వారిని బయటికి నెట్టేస్తారు. లేదా వారే బయటికొస్తారు. దాని దుష్ఫలితాలు ఇండియాలో కన్పిస్తాయి.” ఆయన చెప్పారు.

దేశ విభజన తర్వాత ఇండియాలో ఉండే ముస్లింలు ఇబ్బందుల పాలవుతారని మౌలానా అభిప్రాయ పడ్డారంటే అందుకు ఒక సెక్షన్ కాంగ్రెస్ నాయకులపై ఆయనకు నమ్మకం లేకపోవడమే కారణమని భావించవచ్చు. కాంగ్రెస్ నాయకత్వం అవకాశ వాదంతో, మత శక్తులతో పలు సందర్భాల్లో రాజీపడింది. మత సామరస్యం మీద పైపై మాటలు తప్ప నిర్దిష్ట వైఖరి కాంగ్రెస్ దగ్గర లేకుండా పోయింది. బిజెపి బలపడగానే కాంగ్రెస్ చాటున ఉన్న మతతత్వ వాదులు బిజెపిలోకి జంప్ చేశారు. విడ్డూరమేమిటంటే.. వరుసకు మౌలానా మునిమనవరాలైన రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షురాలు నజ్మా హెప్తుల్లా, కాంగ్రెస్ మాజీ ఎంపి ఎంజె అక్బర్, మరో నాయకుడు ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదవుల కోసం బిజెపిలో చేరారు. 'చట్టాన్' ఇంటర్వ్యూను వెతికి పట్టుకొని నేటి తరం ముందుంచిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్%ౌ% ఇప్పుడు గవర్నర్‌గా ఉంటూ బిజెపికి పనిముట్టుగా మారి కేరళ ప్రభుత్వానికి పదే పదే మోకాలడ్డుతున్నారు. వివిధ సందర్భాల్లో ఎస్‌పి, బిఎస్‌పి, జెడియు, జెడిఎస్, అకాలీదళ్, వైసిపి, తెలుగుదేశం, జనసేన, ఏఐడిఎంకె వంటి పార్టీలు కూడా అవకాశవాదంతో బిజెపి కొట్టం కింద చేరిన సందర్భాలున్నాయి. ఇస్లాం విదేశీ మతమని, ముస్లింలు దేశం వదలి వెళ్లాలని లేదా రెండవ తరగతి పౌరులుగా జీవించాలని సంఘ్ పరివార్ చెబుతోంది. భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వివిధ రాజకీయ పార్టీల వైఫల్యం ఇందుకు కారణమని చెప్పక తప్పదు. ముస్లింల్లో అభ్యుదయ శాస్త్రీయ దక్పథాన్ని తీసుకెళ్లే ప్రయత్నం జరగపోవడం కూడా ఒక పెద్ద లోపం. బ్రిటిష్ పాలకులు కాంగ్రెస్ నాయకులను దీర్ఘకాలం జైళ్లలో ఉంచారు. దానివల్ల ముస్లింలకు జిన్నా తిరుగులేని నాయకుడు అయ్యారు. ముస్లిం లీగ్‌తో పాటు హిందూ మహాసభపై బ్రిటిష్ పాలకులు నిర్బంధం అమలు చేయలేదు. రెండు సంస్థలు స్వాతంత్రోద్యమం నుండి దూరంగా ఉండి పోయాయి. తన పార్టీలోని సాంప్రదాయవాదుల ప్రమాదాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది. మతశక్తులకు మద్దతు ఇచ్చేవారు కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానాల్లోనే ఉన్నారు. 1931లో ఉరిశిక్షకు గురైన స్వాతంత్ర్య వీరుడు భగత్‌సింగ్ మతశక్తుల పట్ల స్పష్టమైన హెచ్చరిక చేశారు. కాంగ్రెస్‌కు మాత్రం మహాత్మా గాంధీ హత్య తర్వాతే కొంత కనువిప్పు కలిగింది. సమాజాన్ని మతతత్వం విషతుల్యం చేసిన నేపథ్యంలో ఒక పిచ్చోడు చేసిన చర్యగా గాంధీజీ హత్యను నెహ్రూ పేర్కొన్నారు. అదే పటేల్ కూడా చెప్పారు. ప్రతి సందర్భంలోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన మౌలానా మాతృదేశంలోనే ఉందామనుకున్న ముస్లింలకు స్ఫూర్తిదాత అయ్యారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల పక్షం తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం 12 నవంబర్ 2024

# ట్రెడిషనల్ లుక్‌లో అషురెడ్డి గ్లామర్



మీడియాలో యమయాక్టివ్ గా హైలెట్ అవుతున్న విషయం తెలిసిందే. అషురెడ్డి ఇటీవల సోషల్ మీడియాలో యమయాక్టివ్ గా హైలెట్ అవుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి ఫొటో పోస్ట్ చేసినా కూడా అందులో తన గ్లామర్ ను సరికొత్తగా హైలెట్ చేస్తోంది. ఇక రీసెంట్ గా అమ్మడు తన ట్రెడిషనల్ లుక్‌ను ప్రదర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి రెస్పాన్స్ ను అందుకుంటోంది. లైట్ యెల్లో చీర, అందమైన ఎంబ్రాయిడరీ బ్లౌజ్ ధరించి తన లుక్‌ను మరింత స్పెషల్‌గా తీర్చిదిద్దారు. సొగసైన ఆభరణాలతో సరదాగా ట్రెడిషనల్ లుక్‌కు ఫ్యాషన్ టచ్ జోడించారు. అలాగే స్పెషల్ టాటూ కూడా హైలెట్ చేస్తూ ఆమె క్యూట్ అండ్ కూల్ లుక్‌ను హైలైట్ చేస్తోంది. తమ అభిమానులకు ప్రతి యాంగిల్‌లో ఆశు రెడ్డి కొత్తగా కనిపిస్తుండడంతో పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఆమె కెరీర్ విషయానికి వస్తే, అషురెడ్డి టాలీవుడ్ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. %ూశ్రీంశీ =ఝు౯% - స్పిరిట్.. అసలు హీరో వచ్చేది ఎప్పుడు? ముఖ్యంగా బిగ్ బాస్ షోలో పాల్గొనడం ఆమెకు మంచి బూస్ట్ ఇచ్చిందనే చెప్పాలి. రియాలిటీ షోలో తన ప్రదర్శనతో ప్రేక్షకులను మెప్పించడంతో పాటు అనేకమంది అభిమానులను సంపాదించుకుంది. అప్పటి నుంచి టాలీవుడ్ ఈవెంట్స్, సోషల్ మీడియా ద్వారా ఆమె యాక్టివ్‌గా ఉంటూ వస్తోంది. అయితే అషురెడ్డి సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్‌గానూ తనకంటూ ప్రత్యేక స్థానం

ట్రెడిషనల్ లుక్‌లో అషురెడ్డి గ్లామర్ సెల్ఫీ అషురెడ్డి ఇటీవల సోషల్

# 50 కోట్ల మంది ఆడే గేమ్ లోకి



50 కోట్ల మంది ఆడే గేమ్ లోకి పుష్పరాజ్! ఇండియన్ బిగ్గెస్ట్ మూవీగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' డిసెంబర్ 5న థియేటర్స్ లోకి రాబోతోంది. ఇండియన్ బిగ్గెస్ట్ మూవీగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' డిసెంబర్ 5న థియేటర్స్ లోకి రాబోతోంది. దేశంలోనే అత్యధిక బిజినెస్ జరిగిన చిత్రంగా ఈ మూవీ నిలిచింది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. కచ్చితంగా టాలీవుడ్ లో మరో 1000 కోట్ల కలెక్షన్స్ చిత్రంగా ఈ మూవీ నిలుస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఏడు ప్రధాన పట్టణాలలో ఏడు మెగా ఈవెంట్స్ ని నిర్వహించబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. స్పిరిట్.. అసలు హీరో వచ్చేది ఎప్పుడు? ఈ ఈవెంట్స్ తో సినిమాకి మరింత హైప్ రావడం గ్యారెంటీ అని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే మూవీకి వరల్డ్ వైడ్ గా క్రేజ్ తీసుకొచ్చే దిశగా మేకర్స్ ప్రత్యేక దృష్టి పెట్టారు. అందులో భాగంగా ప్రపంచంలోనే 50 కోట్ల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్న ప్రముఖ మొబైల్ గేమ్ ఫ్రీ ఫైర్ తో 'పుష్ప 2' టీమ్ ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ధ్రువీకరించారు. అతి పెద్ద గేమ్, అతి పెద్ద సినిమా కలిసి జట్టు కడుతున్నాయి అని తెలిపారు. దీనిపై ఓ చిన్న వీడియో కూడా రిలీజ్ చేశారు. త్వరలో ఫ్రీ ఫైర్ అప్డేటెడ్ వెర్షన్ గేమ్ లోకి 'పుష్ప 2' వస్తుందని తెలుస్తోంది. ఫ్రీఫైర్ గేమ్ ఇండియాలో చాలా మంది ఆడుతారు. ఈ గేమ్ ద్వారా 'పుష్ప 2' ని అందరికి చేరువ చేసే ప్రయత్నం మేకర్స్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో ఇదొక కొత్త ట్రెండ్ అని చెప్పొచ్చు. %ూశ్రీంశీ =ఝు౯% - శ్రీలీలకు ఊ అంటారా?.. ఊహూ అంటారా? ఇది వర్క్ అవుట్ అయితే భవిష్యత్తులో చాలా మంది మొబైల్ గేమ్స్ ద్వారా సినిమాలని పబ్లిసిటీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉంటే 'పుష్ప 2' మూవీ ఐటెం సాంగ్ షూట్ ప్రస్తుతం జరుగుతోంది. శ్రీలీల ఈ ఐటెం సాంగ్ లో డాన్స్ చేస్తోంది. ఇప్పటికే ఆమె పోస్టర్స్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ చాలా స్పెషల్ గా ఉండబోతోందనే మాట వినిపిస్తోంది. ఈ నెల ఆఖరు వరకు మూవీ షూటింగ్ ఉండే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. సుకుమార్ 'పుష్ప 2' ప్రమోషన్స్ కి దూరంగా ఉండే ఛాన్స్ ఉందని అనుకుంటున్నారు.

# సూపర్ స్టార్ సినిమాల రీ రిలీజ్ ప్లాన్..!



సూపర్ స్టార్ సినిమాల రీ రిలీజ్ ప్లాన్..! సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని, రికార్డ్ స్థాయి వసూళ్లు సాధిస్తుందని అంతా భావించారు. కానీ త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. ప్రస్తుతం రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు రెడీ అవుతున్నాడు. జుట్టు గడ్డం పెంచిన మహేష్ బాబు ఇప్పటికే ఏడాది కాలంగా కొత్త సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేదు, రాజమౌళి సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కనుక విడుదలకు కనీసం రెండేళ్ల సమయం పట్టవచ్చు. అంటే గుంటూరు కారం తర్వాత మూడు ఏళ్లకు మహేష్ బాబు సినిమా వచ్చే అవకాశం ఉంది. స్పిరిట్.. అసలు హీరో వచ్చేది ఎప్పుడు? మహేష్ బాబు సినిమాలు ఇప్పట్లో విడుదల లేని కారణంగా ఫ్యాన్స్ కోసం పలు సినిమాలను రీ రిలీజ్ చేయడం కోసం డిస్ట్రిబ్యూటర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. మహేష్ బాబు నటించిన సూపర్ హిట్ సినిమాలను మాత్రమే కాకుండా ఫ్లాప్ అయిన ఖలేజా, అతడు వంటి సినిమాలను సైతం రీ రిలీజ్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మహేష్ బాబు కి ప్రస్తుతం ఉన్న క్రేజ్ నేపథ్యంలో గతంలో ఉన్న సినిమాలు సైతం ఇప్పుడు థియేటర్‌లలో విడుదల అయి మంచి వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఖలేజా, అతడు, ఆగడు, టక్కరి దొంగ సినిమాలను ఈ రెండేళ్ల కాలంలో రీ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అంటారా? మహేష్ బాబు కెరీర్‌లో ఇప్పటి వరకు సూపర్ డూపర్ హిట్‌లతో పాటు అదే స్థాయి ఫ్లాప్‌లు వచ్చాయి. ఫ్లాప్ సినిమాల్లో కొన్ని ప్రేక్షకులకు ఇప్పుడు నచ్చేవి ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆ మధ్య రామ్ చరణ్ డిజాస్టర్ మూవీ ఆరెంజ్ రీ రిలీజ్ అయ్యి భారీ వసూళ్లు



సౌత్ ఇండియన్ హాట్ బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. కంచె సినిమాలో నటిగా తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీకి తరువాత చెప్పుకోదగ్గ అవకాశాలు వచ్చిన కూడా పెద్దగా కమర్షియల్ సక్సెస్ లు అందుకోలేదు. దీంతో కెరియర్ పరంగా వెనుకబడింది. చివరిగా ఈ బ్యూటీ బాలయ్యకి జోడీగా అఖండ చిత్రంలో నటించింది. ఈ సినిమా సూపర్ హిట్ అయిన ప్రగ్యా జైశ్వాల్ కి మాత్రం మళ్ళీ ఛాన్స్ లు రాలేదు. గ్లామర్ షోకి సిద్ధంగా ఉన్న ప్రస్తుతం హీరోయిన్స్ పరంగా ఫుల్ రష్ ఉంది. చాలా మంది కొత్త కొత్త ముద్దుగుమ్మలు మోడలింగ్ నుంచి నటిగా అడుగుపెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. దర్శక, నిర్మాతలు కూడా కొత్త అందాల వైపు మొగ్గు చూపిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝు౯% - రొమాన్స్ లో పీసీనే శ్రుతిహాసన్ బీట్ చేస్తుందా? ప్రగ్యా జైశ్వాల్ కి సరిపోయే క్యారెక్టర్స్ లేకపోవడం ఆమెని తీసుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో ప్రగ్యా వెబ్ సిరీస్ లలో ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగానే ఉంది. ఓ మంచి ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తోంది. ఇదిలా ఉంటే సినిమాల సంగతి ఎలా ఉన్న సోషల్ మీడియాలో మాత్రం ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ హాట్ ఫోటోషూట్ లతో సందడి చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఐకాన్ గా ఉంటూ మోడలింగ్ లో కూడా ప్రగ్యా తన మార్క్ చూపించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే డిఫరెంట్ కాస్ట్యూమ్స్ తో ఎప్పటికప్పుడు హాట్ షోకి తెరతీస్తుంది. ఈ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి వినోదాన్ని అందిస్తోంది. తాజాగా మరోసారి ఇలాంటి గ్లామర్ హాట్ ఫోటోలతో ఇన్ స్టాలో ప్రగ్యా సందడి చేస్తోంది. బ్లాక్ మోనోకని డ్రెస్ లో థైస్ అందాలు చూపిస్తూ కుర్రాళ్ళకి వేడి పుట్టిస్తోంది. తన ఫిట్ బాడీని గ్లామర్ టచ్ ఇస్తూ ఫోటోషూట్ కోసం డిఫరెంట్ ఫోజులు ఇచ్చింది.ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మోనోకినిలో మెస్మరైజ్ చేస్తోన్న ప్రగ్యా